నమస్తే తెలంగాణ
జనగామ
5 | వరంగల్, ఆదివారం 29 డిసెంబర్ 2024 | JANAGAON

వార్షిక నేర నివేదికను విడుదల చేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

945 దోపిడీలు.. 1600 గొడవలు

- పెరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- తగ్గిన హత్యలు, రోడ్డు ప్రమాదాలు
- వార్షిక నేర నివేదిక విడుదల చేసిన వరంగల్ సీపీ

సుబేదారి, డిసెంబర్ 28 : 2024లో 40 హత్యలు, 945 దోపిడీలు, దొంగతనాలు, 1600 ఘర్షణలతో పాటు అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలు పెచ్చుమీరగా, సైబర్ నేరగాళ్లు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 20వేలకు పెరుగగా, మహిళలపై దాడుల కేసులు 1,141గా ఉన్నాయి. ఇంకా క్రికెట్ బెట్టింగ్, పీడీఎస్ రైస్, గుట్కా, ఇతర అక్రమ దందాలు అన్నీ కలిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 14,406 నేరాలు జరిగినట్లు శనివారం సీపీ అంబర్ కిషోర్ ఝా మీడియా సమావేశంలో 2024 వార్షిక నేరాల వివరాలు వెల్లడించారు. గతేడాదితో పోల్చితే ఈసారి హత్యలు, రోడ్డు ప్రమాదాలు తగ్గగా దొంగతనాలు, దోపిడీలు పెరిగాయి. మద్యం సేవించి వాహనాల నడిపి పోలీసులకు పట్టుబడిన మందుబాబుల కేసుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. హత్యలు 40, హత్యాయత్నాలు 107, ఘర్షణలు 1600(గతేడాది కంటే 2.6శాతం ఎక్కువ) జరిగాయి. అలాగే దాడులు 56, దోపిడీ, దొంగతనాల కేసులు 945 కాగా, కిడ్నాప్ కేసులు 174, రోడ్డు ప్రమాదాలు 1,434. గతేడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గింది.

మహిళపై దాడులు 1,141

ఈ ఏడాది మహిళలపై దాడుల కేసులు 1,141 నమోదయ్యాయి. వీటిలో హింస కేసులు 634 ఉన్నాయి. లైంగిక దాడులు 143, వరకట్నం చావులు 10, లైంగిక దాడికి యత్నం, దాడుల కేసులు 364 ఉన్నాయి.

తగ్గిన ఆస్తుల రికవరీ

ఈ ఏడాదిలో కోర్టు ద్వారా 2,462మంది నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడ్డాయి. లోక్‌అదాలత్ ద్వారా 3,915 కేసులు పరిష్కారమయ్యాయి. ఆస్తుల రికవరీలో గతేడాది 42శాతం కాగా, ఈసారి 29శాతమే చేశారు.

తగ్గిన రోడ్డు ప్రమాదాలు

ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గింది. 2023లో 1,558కేసులు నమోదైతే 2024లో 1,434 కేసులతో 7.9శాతంగా ఉంది. 417మంది మృతిచెందారు.

పెరిగిన డ్రైంక్ అండ్ డ్రైవ్ కేసులు

గతేడాది 15,386 డ్రైంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 20,338 కేసులు నమోదయ్యాయి. 509 మంది జైలు శిక్ష అనుభవించారు. కోర్టు ద్వారా రూ.18 కోట్ల జరిమానా విధించారు. ఈ ఏడాదిలో 1270 మిస్సింగ్ కేసులు నమోదు కాగా, 1128మందిని పోలీసులు గుర్తించారు. షీ టీం పోలీసులు 18కేసులు నమోదు చేసి 150మందిని అరెస్ట్ చేశారు. ఈ ఏడాదిలో 772 సైబర్ నేరాలు నమోదు కాగా, రూ.కోటీ 30 లక్షలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

రూ.2.63 కోట్ల గంజాయి సీజ్

గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించినవి మొత్తం 147 కేసులు నమోదు కాగా, రూ.2కోట్ల 63లక్షల విలువ చేసే గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని 321మందిని అరెస్ట్ చేశారు. ఈ ఏడాదిలో మొత్తంగా గొడవలు, దోపిడీలు, దొంగతనాలు, డ్రైంక్ అండ్ డ్రైవ్ కేసులు పెరిగాయి.

18 అంతర్రాష్ట్ర ముఠాల పట్టివేత

దోపిడీ కేసుల్లో ఏపీ, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 18 అంతర్రాష్ట్ర ముఠాలను పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్, పీడీఎస్ రైస్, గుట్కా, ఇతర అక్రమ దందాలకు సంబంధించిన 590 కేసుల్లో 1,145 మందిని అరెస్ట్ చేసి ఒక కోటీ 77లక్షల విలువ చేసే ప్రాపర్టీని సీజ్ చేశారు. ఈ ఏడాదిలో పాస్‌పోర్ట్ కోసం 34,692మంది ఆప్లికేషన్ పెట్టుకున్నారు. ఎస్‌బి పోలీసులు 34,424మందికి అప్రూవల్ ఇచ్చారు. ఈ ఏడాదిలో 2,964మంది ఫోన్లు పోగొట్టుకొని సీఈఐఆర్ పోర్టల్‌లో అప్లయ్ చేసుకున్నారు. పోలీసులు విచారణ చేపట్టి ఇప్పటివరకు 2,462 ఫోన్లను తిరిగి బాధితులకు అందజేశారు.

మంచినీళ్లొచ్చాయ్..

మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు చేయించిన మున్సిపల్ అధికారులు

పైపులైన్ మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కృష్ణ కాలనీ, డిసెంబర్ 28: భూపాలపల్లిలోని పలు కాలనీల ప్రజలకు శనివారం సాయత్రం మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా మంచినీళ్లు వచ్చాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ లీకవడంతో తాగునీరు రోడ్లపై వృథాగా ప్రవహించింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీల ప్రజలకు నాలుగు రోజులుగా తాగునీరు రావడం లేదు. ఈ సమస్యపై నమస్తే తెలంగాణ దినపత్రికలో శనివారం 'తాగునీరు వృథా.. కాలనీ ప్రజల వ్యథ' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు ఉదయాన్నే మున్సిపల్ సిబ్బందితో వెళ్లి అంబేద్కర్ సెంటర్‌లో లీకేజీ పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. అంతేకాకుండా 30 వార్డుల్లో పైపులైన్‌లను పరిశీలించారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే ఆయా కాలనీలకు తాగునీరు అందించారు. దీంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల బియ్యం పక్కదారి

స్టాక్ పాయింట్లే అడ్డాగా దందా | రూ.కిలో బియ్యం సరఫరాలో అక్రమాలు

- తూకం వేయకుండానే డీలర్లకు పంపిణీ
- 50కిలోల బస్తాలో 7 కిలోల కోత
- ఎంఎల్ఎస్ కేంద్రాల్లో ఇన్‌చార్జిల మాయాజాలం
- తనిఖీలు మరచిన పౌర సరఫరాల శాఖ
- జనగామ జిల్లాలో లక్షల్లో చేతులు మారుతున్న వైనం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రేషన్ బియ్యం అందిస్తున్నది. రూపాయికి కిలో బియ్యం బహిరంగ మార్కెట్‌లో రూ.20 నుంచి రూ.25 వరకు ధర పలుకుతున్నది. దీంతో జనగామ ప్రాంతంలో బియ్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతుంటే స్టాక్ పాయింట్ అధికారులు, సిబ్బంది, డీలర్లు, అక్రమార్కులకు వరంగా మారుతున్నది. నిఘా పెట్టాల్సిన సంబంధిత అధికారులకు సైతం దందాలో వాటా వెళ్తుండడంతో అన్నిస్థాయిల్లో తనిఖీలు మరచిపోవడంతో ప్రతి నెలా వందల క్వింటాళ్లు పక్కదారి పడుతున్నది. జనగామ జిల్లాలో స్టాక్ పాయింట్లు బియ్యం దందాకు కేరాఫ్‌గా నిలుస్తుంటే రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్న బియ్యం తూకంలో భారీ మోసం చోటుచేసుకుంటున్నది. జిల్లాలోని జనగామ(చంపక్‌హిల్స్), స్టేషన్‌ఘన్‌పూర్, కోలుకొండ (దేవరుప్పుల) స్టాక్‌పాయింట్ గోదాంల నుంచే బియ్యాన్ని నేరుగా డీలర్లకు చేరవేస్తున్నారు. ఇటీవల జిల్లాలోని అనేక చోట్ల అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతున్నది. ఇతర జిల్లాల్లో దొరుకుతున్న బియ్యం కూడా జనగామ నుంచే వస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతినెలా తనిఖీలు చేయాల్సిన అధికారులు స్టాక్ పాయింట్ల వైపు కూడా చూడడం లేదనే ఆరోపణలున్నాయి. తూకంలో మోసం జరిగినా డీలర్లకు మాత్రం సరఫరా చేయాల్సిన మొత్తం బియ్యం ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గోదాం నుంచి స్టాక్ పాయింట్లకు వచ్చిన సంచుల్లోనే 6 నుంచి 7 కిలోల బియ్యం తక్కువ(తరుగు) వస్తుందని స్వయంగా డీలర్లే గగ్గోలు పెడుతున్నారు.

ప్రతినెలా పంపిణీ ఆలస్యమే..

డీలర్లు డీడీలు చెల్లించిన తర్వాత ప్రతినెలా 15 నుంచి 17వ తేదీ లోపు రేషన్ షాపులకు బియ్యం సరఫరా పూర్తి చేయాల్సి ఉండగా.. స్టాక్ లేదనే నెపంతో ఒక్కోసారి 19 నుంచి 25వరకు కూడా సరఫరా కావడం లేదు. అధికారులు మాత్రం తెలివిగా నిర్ణీత గడువులోపే గోదాం ఈ-పాస్ మిషన్ పోర్టబుల్‌లో డీలర్ల వేలిముద్ర వేయించుకొని ఆన్‌లైన్‌లో బియ్యం సరఫరా చేసినట్లు చూపిస్తున్నారు. ప్రతి బస్తాకు 5.50 గ్రాముల గన్ని బరువు మినహాయించి, రవాణాలో తరుగు కింద అదనపు బియ్యాన్ని డీలర్ల సమక్షంలోనే తూకం(కాంటా) వేసి లారీలో లోడ్ చేయాలి. కానీ జిల్లాలోని గోదాంల్లో ఎలాంటి గన్నీ మినహాయింపు, బియ్యం తూకం లేకుండానే బస్తాల సంఖ్య ప్రామాణికంగా డీలర్ లేకుండానే హమాలీలే లోడ్ చేసుకొని లారీల్లో తెచ్చి రేషన్ షాపుల్లో అన్‌లోడ్ చేసి వెళ్తున్నారు. వాస్తవానికి 50కిలోల బియ్యానికి అదనంగా 5.50 గ్రాముల బస్తాబరువు కలిపి తూకం వేయాల్సి ఉండగా కొన్నిసార్లు 43కిలోలు.. మరికొన్నిసార్లు 48 నుంచి 49కిలోలు మాత్రమే తూకం ఉంటుందని డీలర్లు చెబుతున్నారు. బియ్యం లారీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మార్గమధ్యలో హమాలీలు బస్తాల నుంచి కొండితో లాగి 1కిలో నుంచి 2కిలోల వరకు బియ్యం తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఒకవేళ గోదాముల్లో తూకం వేసినా అధికారులు, సిబ్బంది చేతివాటంతో ఎక్కువ తూకం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అనుమానం వచ్చిన నర్మెట మండలంలోని ఓ డీలర్ గోదాం నుంచి వచ్చిన బియ్యా న్ని బయట వేబ్రిడ్జి కాంటా వేయించుకుంటే ఆయన కోటాకు వచ్చే బియ్యం కంటే 7క్వింటాళ్ల తక్కువ రావడంతో గోదాం సిబ్బందితో పెద్ద గొడవే జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న సన్నబియ్యం సైతం సంబంధిత ఇన్‌చార్జిత్తో కుమ్మక్కై హమాలీలు కిలో రూ.50 చొప్పున కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

ఏళ్ల తరబడి ఒ(ఇ)క్కడే ఇన్‌చార్జి

ఇదిలా ఉంటే చంపక్‌హిల్స్ స్టాక్ పాయింట్ గోదాం ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌రెడ్డి ఎనిమిదేళ్లుగా ఒకేచోట తిష్ఠవేశారు. బియ్యం అక్రమాల వ్యవహారంలో తనిఖీ సందర్భంగా గతంలో ఒక సారి దొరికిపోయి సస్పెండ్ కూడా అయ్యాడు. తిరిగి స్టేషన్‌ఘన్‌పూర్‌కు పోస్టింగ్ వేయించుకొని కొద్దినెలలకే తిరిగి జనగామ పాత అడ్డాకు బదిలీ చేయించుకున్నాడు. తాజాగా పౌర సరఫరాల శాఖలో జరిగిన బదిలీల్లో సదరు గోదాం ఇన్‌చార్జికి పదోన్నతి లభించినా ఏదో నెపంతో అడుగు కదపడం లేదని తెలుస్తున్నది. బియ్యం సరఫరా చేసే లారీల యజమాని సైతం పదేళ్లుగా ఒక్కరే వ్యవహరిస్తుండడంతో ఇన్‌చార్జి హనుమకొండలో మకాం వేసినా ఆయన కనుసన్నల్లో హమాలీలు, లారీల కాంట్రాక్టర్ ఆధిపత్యంతో చంపక్‌హిల్స్ గోదాం నుంచి డీలర్లకు బియ్యం సరఫరా అవుతున్నది.

ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) అక్రమార్కులకు వరంగా మారింది. ఎంఎల్ఎస్ పాయింట్స్‌ను అడ్డాగా చేసుకొని కొందరు అధికారులు అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతూ పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. రేషన్ డీలర్లకు నెలనెలా ఇచ్చే పీడీఎస్ బియ్యం నుంచి క్వింటాల్‌కు సుమారు 3 నుంచి 5 కిలోల వరకు కోత పెడుతూ అందినకాడికి దండుకుంటున్నారు. తూకం వేయకుండానే లారీ టు లారీ అన్‌లోడ్ విధానంలో భాగంగా నేరుగా రేషన్ దుకాణాలకు సరుకులు పంపుతున్నారు. 50 కిలోల బస్తాలో 43 కిలోల నుంచి 43.50 కిలోల బియ్యం మాత్రమే ఉంటుండగా ఒక్క బస్తాలో 6.50 కిలోల నుంచి 7 కిలోల తక్కువ వస్తున్నది. జనగామ జిల్లాలోని చౌకధరల దుకాణాలకు సరఫరా అవుతున్న బియ్యంలో ఇలా మోసాలు జరుగుతున్నా సంబంధిత శాఖ తనిఖీలు చేయకపోవడం, ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం అనుమానాలకు తావిస్తున్నది. అయితే కొందరు జిల్లా స్థాయి అధికారుల అండతోనే ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతున్నదని ప్రతి నెలా స్టాక్ పాయింట్ ఇన్‌చార్జిల మాయాజాలంతో రూ.లక్షలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

-జనగామ, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ)

స్టాక్ పాయింట్ ఇన్‌చార్జీల పనే..!

స్టేజ్-1, స్టేజ్-2 స్టాక్ పాయింట్లలోనే దందా సాగుతోంది. 50 కేజీల బస్తాలో 43కేజీల తూకం మాత్రమే ఉంటుండగా కోత పెట్టిన బియ్యాన్నంతా స్టాక్ పాయింట్ ఇన్‌చార్జీ అమ్ముకుంటున్నారనే ఆరోపణలున్నాయి. వివిధ సందర్భాల్లో పెద్దవత్తున పట్టుబడిన బియ్యం, నూకలు, పరం వంటి నిల్వలను పంచనామా చేసి తర్వాత జిల్లాకేంద్రానికి అనుసంధానంగా ఉన్న చంపక్‌హిల్స్ ఎంఎల్ఎస్ పాయింట్(స్టాక్ పాయింట్)కు అప్పగిస్తారు. జరిమానా చెల్లించో లేదా కోర్టు ఆదేశాలతోనో తమ నిల్వలను తిరిగి తీసుకునేందుకు వస్తే గోదాంలోనే సగం స్టాక్ మాయం అవుతున్నదని వ్యాపారులు, దళారులు వాపోతున్నారు. ఎక్కడ బియ్యం పట్టుబడినా.. అధికారులు లోతుగా విచారణ జరపకపోవడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుతున్నది. ఎఫ్‌సీఐ గోదాం నుంచి స్టాక్ పాయింట్లకు వస్తున్న రేషన్ బియ్యం స్టేజ్-1, స్టేజ్-2 స్టాక్ పాయింట్ల నుంచి జిల్లాలోని రేషన్ షాపులకు లారీల ద్వారా సరఫరా అవుతున్నది. రేషన్ బియ్యం సరఫరాలో పౌర సరఫరాల అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల డీలర్లు పెద్దఎత్తున నష్టపోతున్నారు. స్టాక్ పాయింట్‌లో డీలర్లకు ఎలాంటి తూకం లేకుండానే గుడ్డిగా లోడ్ చేసి పంపుతుండగా.. డీలర్‌కు చేరే సరికే మార్గమధ్యలోనే బస్తాల్లోంచి కిలోల కొద్దీ బియ్యం మాయం అవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొంతమంది రేషన్ డీలర్లు లారీలను వెయింగ్ మిషన్‌లో తూకం వేయిస్తే బియ్యం తక్కువ వచ్చిన అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు తీసుకోలేదని డీలర్లు చెబుతున్నారు. మండల స్థాయిలోని స్టాక్ పాయింట్ల వద్ద అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తేమ శాతం ఉన్నా వడ్లు కొంటలేరు..

ఈ నెల 20న అధికారులు ఇచ్చిన టోకెన్

మల్హర్, డిసెంబర్ 28 : అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మల్హర్ మండలం ఇప్పలపల్లి జీపీ పరిధి సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోళ్లు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకారం ప్యాడీ క్లీనర్‌లో తేమ 17శాతం వచ్చినప్పటికీ సెంటర్ ఇన్‌చార్జి కాంటాలు పెట్టడం లేదని రైతులు చల్ల లచ్చయ్య, కొడపర్తి రమేశ్, కొడపర్తి సురేందర్, బొమ్మని సూర్యనారాయణ ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 20న వ్యవసాయ విస్తీర్ణాధికారి తేమ శాతాన్ని పరిశీలించి నిర్వాహకులు కొనుగోలు చేసేందుకు టోకెన్ ఇచ్చినప్పటికీ ధాన్యం కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటివరకు పావు శాతం కూడా కొనుగోళ్లు జరగలేదని, కొన్న వాటికి కూడా డబ్బులు చెల్లించలేదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా నేరెళ్ల జయంతి, స్వరార్చన

- మిమిక్రీ శ్రీనివాస్‌కు నేరెళ్ల వేణుమాధవ్ స్మారక పురస్కారం
- మంత్రముగ్ధులను చేసిన కళాకారుల ధ్వన్యనుకరణ

మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్‌కు నేరెళ్ల వేణుమాధవ్ పురస్కారాన్ని అందిస్తున్న నిర్వాహకులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ 93వ జయంతి, స్వరార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 25వ నేరెళ్ల వేణుమాధవ్ స్మారక ప్రతిభా పురస్కారాన్ని మిమిక్రీ శ్రీనివాస్‌కు అందజేశారు. అంతకుముందు నేరెళ్ల శిష్యులు, ప్రముఖ మిమిక్రీ కళాకారుల ధ్వన్యనుకరణ మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా నేరెళ్ల వేణుమాధవ్ ట్రస్ట్ అధ్యక్షురాలు నేరెళ్ల శోభావేణుమాధవ్ మాట్లాడుతూ.. ఏ మనిషి పుట్టుకతో తనకు తానుగా నేర్చుకోలేడని, మనం అలవాటు చేసుకోవాలన్నారు. తల నుంచి వేలు వరకు పూర్తిగా కళాహృదయం ఉన్నవాడు వేణుమాధవ్ అని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరిలో ఉన్న కళ బయటికి తీసుకొచ్చేందుకు నేరెళ్ల వేణుమాధవ్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యదర్శి డాక్టర్ నవీన్ మాట్లాడుతూ.. వేణుమాధవ్ కళా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. వేణుమాధవ్ తర్వాత ఇంతటి కళను ప్రపంచానికి చాటి చెప్పింది మిమిక్రీ శ్రీనివాస్ అని, వాస్తవమేనని, ప్రజలు రాత్రి సమయాల్లో, విడివిడిగా పొలాల వద్దకు వెళ్లొద్దని సూచించారు. పులుల ఆచూకీ లభిస్తే ఫారెస్ట్ అధికారులకు ఇవ్వాలన్నారు.

భయం.. భయం

నర్సంపేట: నలబెల్లి మండలంలో పెద్ద పులి సంచారంతో నర్సంపేట సమీప గ్రామాల ప్రజలు భయంభయంగా గడుపుతున్నారు. నల్లబెల్లికి సరిహద్దుగా ఉన్న దుగ్గొండి, ఖానాపురం, నర్సంపేట మండలాల్లోని గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్టు అధికారులు, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, ఎస్సైలు అరుణ్‌కుమార్, నవీన్‌కుమార్‌లు సమీప గ్రామాల ప్రజలకు ఆటోలకు మైకులు పెట్టి సూచనలు చేశారు.

- 'సంక్రాంతికి వస్తున్నాం'లో మనోళ్లు

సినిమా హీరోయిన్ మినాక్షీ చౌదరితో లింగాలఘనపురం కళాకారులు

విక్టరీ వెంకటేశ్ కొత్త చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' మరికొద్ది రోజుల్లో విడుదల కానున్నది. ఈ సినిమాలో జనగామ జిల్లా లింగాలఘనపురం చిందు యక్షగాన కళాకారుడు గడ్డం శ్యాంసుందర్, అతడి బృందం నటించారు. ఈ సందర్భంగా నటీనటులు వెంకటేశ్, మీనాక్షి చౌదరితో కలిసి కళాకారులు సంబురాన్ని పంచుకున్నారు.

– లింగాలఘనపురం, డిసెంబర్ 28

చిన్నగూడూరు : కస్తూర్బాగాంధీ పాఠశాల గేటు వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

చదువులో వెనుకబడి పోతున్నాం.. పట్టించుకోరా?

చిన్నగూడూరు కేజీబీవీ విద్యార్థుల నిరసన

చిన్నగూడూరు, డిసెంబర్ 28: మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు నిరసన బాటపట్టారు. తమకు పాఠాలు సాగడం లేదంటూ శనివారం పాఠశాల గేటు వద్ద నిరసన తెలిపారు. టీచర్లు 18 రోజులుగా సమ్మె చేస్తుండడంతో బోధన నిలిచిపోయిందని, తాము చదువుల్లో వెనుకబడి పోతున్నామని పలువురు విద్యార్థులు తెలిపారు. పరీక్షలు స మయం దగ్గర పడుతున్నా తమను పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశా రు. తాత్కాలికంగా టీచర్లను నియమించి అధికారులు చేతులు దులుపుకున్నారని, సబ్జెక్టు టీచర్లు లేక, వచ్చిన టీచర్లు సెల్ఫోన్లకే పరిమితమవుతూ క్లాస్‌రూంకు వచ్చిన దాఖలాలు లేవని విద్యార్థులు అక్కడికి వచ్చిన ఎంఈవో రవికుమార్‌కు వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎంఈవో హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

నెల్లికుదురు కేజీబీవీలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంఈవో రాందాస్

సమ్మెలో టీచర్లు.. విద్యార్థులకు ఎంఈవో పాఠాలు

నెల్లికుదురు: టీచర్ల సమ్మెలో ఉండడంతో నెల్లికుదురు కేజీబీవీలో పదో తరగతి ఎంఈవో ఏ.రాందాస్ పాఠాలు బోధించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెలో ఉ న్నందున ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ టీచర్లతో విద్యాబోధన అందిస్తుండగా శనివారం కేవలం హిందీ సబ్జెక్టు టీచర్ మాత్ర మే వచ్చారని ఆయన తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు 23 రోజులుగా సమ్మె చేస్తుండడంతో 23రోజులుగా విద్యాబోధన లేక విద్యార్థులు చదువులో వెనుకబడిపోయారు. మరో రెండు నెలల్లో వార్షిక పరీక్షలు ఉండడంతో ఆందోళన చెందుతున్నారు.

పంట పొలాల్లో పులి గాండ్రింపులు

- వణుకుతున్న సమీప గ్రామాల ప్రజలు
- పులులను పట్టుకునేందుకు ఫారెస్ట్, పోలీస్‌శాఖ సంయుక్త ఆపరేషన్
- పంట పొలాల వద్దకు విడిగా వెళ్లొద్దని సూచన

నల్లబెల్లి, డిసెంబర్ 28 : పులి గాండ్రింపులతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపూర్ పరిధిలోని ఏజెన్సీ గ్రామాల మీదుగా రుద్రగూడెం గ్రామ పరిసర పంట పొలాల్లో పులి సంచరించినట్లు పాదముద్రల ద్వారా ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. కాగా, శనివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో రుద్రగూడెం పరిసర పంట పొలాల్లో నుంచి ఎన్‌హెచ్-365 మీదుగా వెళ్తున్న చిన్నతండాకు చెందిన గుగులోత్ పద్మకు పులి కంటపడడంతో కేకలు వేసుకుంటూ ఇంట్లోకి పరుగులు పెట్టినట్లు ఆమె తెలిపింది. దీంతోపాటు ఒల్లెనర్సయ్య పల్లెకు చెందిన ఓ రైతు మక్కజొన్న చేనులో పులి గాండ్రింపులను విన్న గ్రామస్తులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకొని ఫారెస్ట్ అధికారులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో డీఎఫ్‌వో సృజన, ఏసీపీ కిరణ్‌కుమార్, ఎఫ్ఆర్‌వో రవికిరణ్, ఎస్సై గోవర్ధన్‌తోపాటు ఫారెస్ట్, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా పులుల కోసం గాలింపు చేపట్టారు. అయినా వాటి ఆచూకీ గుర్తించలేకపోయారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో, ఏసీపీ మాట్లాడుతూ.. మండలంలో పులుల సంచారం

రుద్రగూడెం గ్రామ సమీపంలో ఒకేచోట రెండు ఉన్న పులుల పాదముద్రలు

మన 'ఐఎంఏ'కు జాతీయ అవార్డు

- సామాజిక సేవా కార్యక్రమాలకు తగిన గుర్తింపు
- జాతీయ అధ్యక్షుడి చేతుల మీదుగా అవార్డు అందజేత
- సంతోషం వ్యక్తం చేసిన వరంగల్ నగర వైద్యులు

డాక్టర్ అన్వర్ మియాకు అవార్డు అందజేస్తున్న ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్వీ అశోకన్

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 28: సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) వరంగల్ విభాగం జాతీయ స్థాయి ప్రోత్సాహక అవార్డు గెలుచుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌళిలో రెండు రోజులుగా నిర్వహించిన నాట్‌కాన్-2024 సమావేశాల్లో వరంగల్‌కు జాతీయ స్థాయి అవార్డు వచ్చింది. ఈ మేరకు శనివారం ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్ చేతులమీదుగా డాక్టర్ అన్వర్ మియా ఈ అవార్డు అందుకున్నారు. 2023లో నిర్వహించిన గ్రామీణస్థాయి సామాజిక సేవా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, రికార్డుస్థాయి సభ్యత్వ నమోదు తోపాటు మేడారం జాతర సమయంలో భక్తులకు అందించిన వైద్య సేవలకు ఈ అవార్డు వచ్చిందని డాక్టర్ అన్వర్‌మియా తెలిపారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ విజయచందర్‌రెడ్డితోపాటుగా నగరంలోని ప్రముఖ వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ గుండె వైద్యనిపుణుడు రామక శ్రీనివాస్‌కు జాతీయ అవార్డును డాక్టర్ అశోకన్ అందించారు. కార్డియో పల్మునరీ రీసస్కిటేషన్(సీపీఆర్)పై విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులతో పాటు సామాన్యులకు సైతం అవగాహన కల్పించడం, ప్రజలు గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయనకు ఈ అవార్డు అందించారు.

- యాసంగి వరినాట్లు షురూ..

బాండ్ సాగుపై రైతుల ఆసక్తి

నాటుకు సిద్ధంగా ఉన్న వరినారు

కాసారంలో వరినారు తీసి నాట్లు పెడుతున్న కూలీలు

యాసంగి వరినాట్లు మొదలయ్యాయి. వాజేడు మండలంలోని కాసారం, దూలపురం, అన్నారం, జగన్నాథపురం, అరుణాచలపురం, కొప్పుసూరు గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. కాగా, చాలామంది రైతులు బాండ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేటు కంపెనీ వారే పంటసాగు కోసం ముందస్తు పెట్టుబడి ఇ